5

# దేవుని యెదుట

మాటలు వచ్చి అంతో ఇంతో
జ్ఞానం వచ్చిన పదేండ్లపిల్లవాణ్ని.
ముద్దులమూటగట్టే భార్యను వదలివేసి, పందలయ్యా అనే ఆసామీ వాళ్ళను పోషించకుండావుంటే ఆ భార్య తనకోసం తన పిల్లనికోసం పోషణనిమిత్తం దావాచేసింది. దావాలో సాక్ష్యం ఇచ్చేముందు బోనులోకి ఆమె వెడుతూవుంటే కూడా చెంగుపట్టుకు కుర్రాడుకూడా బోనులో కెక్కాడు. అవలివైపు ఎదరతట్టు ప్లీడరు. వెనకాల ఆమె భర్త ప్రతివాది నిలబడి వున్నాడు.

ఇక దావా ప్రారంభించబోతారు వాది అయిన భార్యను ప్రమాణం చేయిస్తూ 'దేవుని యెదుట' అని అనమంటూ బెంచి గుమస్తా కోర్టువారికేసి చూపించాడు. ఆమె అటుచూడకుండా తన మగనికేసిచూస్తూ 'దేవుని యెదుట' అని నమస్కరించింది. ఆమె ప్లీడరు ఓ అమ్మీ! బెంచిగుమస్తా ఏలాచూపిస్తే ఆలా చూస్తూ ప్రమాణం చెయ్యి తెలిసిందా? అని గదిమాడు. ఆమె ఎన్నిచెప్పండి! నా దేవుడు అయనే! నా భర్తగారే! అంది. నీ దేవుడురా అబ్బాయి! అని కుర్రవాణ్ని కోర్టువారు అడిగారు.

తల్లి వెంటనే అతికంగారుపడుతూ, కుర్రవాణ్ని మాటాడనీయకుండా తానే జవాబుచెప్పింది. ఆడికి దేవుడైనా తండ్రైనా తంవరేనండి, ఆడికేమి తెలియదండి! అంది. 'కోర్టులో నిజం

చెప్పాలిగాని నీ యిష్టంవచ్చినట్లు వాగకూడదు ' అని కోపపడ్డారు వాదిని కోర్టువారు.

ఆమె వెంటనే కళ్ళమ్మట నీళ్ళెట్టుకున్నదై, గద్గదం పడుతూ ఆకాశంవంక చూచి ' ఆ దేవుడుసాక్షిగా చెబుతున్నాను ఇప్పటికి పదేళ్ళుగా నన్నూ. ఈ బిడ్డణ్ని వదలిపెట్టి నాభర్త—

కోర్టువారు ' ఆగు! వ్రాసుకోనీయి ' అన్నారు.

అంతట్లో గడియారం అయిదుకొట్టింది. కలం ఆలాపడేసి కేసు మర్నాటికి వాయిదా వేశానన్నారు కోర్టువారు.

మర్నాడు వాది మరికోర్టుకురాలేదు. కుర్రవాణ్ని ఆమె కోర్టుకు పంపలేదు. కారణం అడిగితే ఆమె ప్లీడరుగారు చెప్పిన సాక్ష్యం చాలదా డిక్రీ ఇవ్వడానికంటూ వాది వాని పిల్లాణ్ని తీసుకువెళ్ళిపోయింది అని కోర్టువారికి సమాధానం చెప్పారు.

కోర్టువారికి పచ్చివెలక్కాయ గొంతుకపడ్డట్టయింది. ' రిజాలాగా తిరుగుతున్నాడు ' అని వాఙ్మూలం పూర్తి చేయడమా ? మానివేయడమా ?

## అడవి ప్రేమ

ఆ క్రితంరాత్రి రెండోజాముదాకా ప్రజ్వరిల్లి, కొండలనుండి పార్శ్వ మండలి పల్లెటిపట్టుకు, కాంతిగొల్పిన దవానలజ్వాలలు, అనుకోని ఝుంఝూమారుతానికి జవజవలాడి, చరచరరేగి, చప్పున చల్లారి వూరుకున్నాయి, పెద్ద కుంభవృష్టిగా కురిసిన ఒకానొక తొలకరి వానకు.